మూర్తిని వరండాలో నిల్చోమని సూట్‌కేస్ పటుకుని అరుంధతి ఇంట్లోకి వెళ్ళింది.

"నాన్నా బైట మూటలు మోసే కూలీ కుర్రాడున్నాడు అర్ధ రూపాయిచ్చి పంపేయండి" అంది.

ఆమాటలు విన్న మూర్తికి పట్టరానంత కోపం వచ్చి దగా, మోసం అంటూ గొణుక్కున్నాడు.

అరుంధతి తండ్రి కూలి డబ్బు లివ్వడానికి బైటికి వచ్చేసరికి మూర్తి అక్కడ లేడు. ●


## సినీ క్విజ్ పోటీ

తెలుగు సినీ క్విజ్ పోటీలో పాల్గొని రూ. 5,000 లు నగదు బహుమతులు గెలవండి! పోటీలో పాల్గొన్న సభ్యుల్లో ప్రతి నెలలో 5గురికి ఉచితంగా బెంగుళూరు నగర పర్యటన అవకాశం!! ఉచిత ఎంట్రీల కొరకు 30 పై. స్వంత చిరునామా కవరుతో వెంటనే వ్రాయండి.

**విజయా బుక్ వరల్డ్,**

**40/1 ఏ.వి.రోడ్డు, బెంగుళూరు-2.**

## ఇంటివద్ద నేర్చుకోండి

వ్యాపార అక్కౌంటులు, 3 మాసముల పోస్టల్ ట్యూషన్. నెలకు రు. 10/-లు ఫీజు. సర్టిఫికెటు ఇవ్వబడును. ప్రాస్పెక్టసు ఉచితం.

Imperial Institutes (ND)
Doriwalan,
New Delhi-110 005.

**దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

**డా॥ దేవర**, ఫోన్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 5/1, బ్రాడీపేట, గుంటూరు-2


# జన్మహక్కు



అద్దంకి లక్ష్మి

ఆదరాబాదరాగా బస్‌స్టాప్ చేరుకున్నాను. టైం చూస్తే తొమ్మిదింబావు అయింది.

"హల్లో! ఈ వేళ లేటయిందే!" తల ఎత్తి చూశాను. అతను శేఖర్.

"మీరు ఆఫీసుకి లీవు పెట్టారేమో రారనుకున్నాను." నన్ను చూసిన ఆనందంతో అన్నాడు.

"నాకు ఇంటో కొద్దిగా పనుండి లేటయింది. మీరెందుకు లేటు" అడిగాను.

"లేదు. తొమ్మిదింటి బస్సు రష్‌గా వుంటే వదిలేశాను." అన్నాడు కొంచెం తడబడుతూ.

ఇంతలో బస్సు రావటంతో జనాన్ని తోసుకుంటూ ఇద్దరం ఎక్కేశాము.

నాకీ ఉద్యోగం వచ్చి రెండు నెలలయింది. మా ఆఫీసు పది గంటలకు. నేను సరిగ్గా తొమ్మిది గంటల బస్సుకి వెళతాను. అతన్ని రోజూ చూస్తూనే వున్నాను. పాతికేళ్ళుంటాయి. నీట్‌గా వుంటాడు. నెమ్మదస్తుడు.

"ఇదిగో మీరు నిన్న కంగారుగా వెళుతూ ఈ జేబురుమాలు పడేసుకున్నారు" జేబురుమాలు ఇస్తూ బస్‌స్టాప్‌లో పలకరించాడు. అదీ పరిచయం! నేను గమనించలేదుగాని, నేను దిగిన స్టాపులోనే అతను దిగుతాడుట. మా ఆఫీసుకి మరో ఫర్లాంగు దూరంలో వాళ్ళ ఆఫీసు వుందిట ఆ పరిచయంతో నాతో అడపా దడపా మాట్లాడుతున్నాడు. ఎదుటివారు మాట్లాడితే మనం మాట్లాడకపోవటం మర్యాద కాదు గదా!

ఈ మధ్యగా అతనిలో కొంత మార్పు కనిపిస్తోంది. నాతో హుషారుగా మాట్లాడుతున్నాడు. నన్ను చూడగానే ముఖం విచ్చుకుంటోంది. మగవాడిలోని ఈ మార్పు ఆడది ఇట్టే గ్రహిస్తుంది!

నాల్గురోజుల తర్వాత—

"మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. సాయంత్రం పార్కుకి వస్తారా ఒక్కసారి" ఏదో నిశ్చయించుకున్నట్టు సీరియస్‌గా అడిగాడతడు.

"మీరేం మాట్లాడతారో నాకు తెలుసు. పార్కుకి ఎందుకు? రేపు ఆదివారంకదా మా యింటికి రండి. తీరుబడిగా మాట్లాడుకోవచ్చు" అన్నా.

ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. ఇంటికి ఆహ్వానిస్తానని అనుకోలేదులా వుంది.

"అయితే తొమ్మిదింటికల్లా వస్తా" అన్నాడు హుషారుగా.

అనుకున్నట్టుగానే అడ్రసు పట్టుకుని తొమ్మిదింటికల్లా వచ్చేశాడు. వరండాలో నుంచున్న నేను- రండి రండని ఆహ్వానించి లోపలికి తీసుకెళ్ళి సోఫా మీద కూర్చోపెట్టాను. మా యిల్లంతటినీ పరికించి చూస్తున్నాడు. ఇంతలో మా పరివారమంతా వచ్చారు.

"ఇదిగో ఈయనే మా శ్రీవారు. అసిస్టెంట్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. మా పాప లత. వీడు శంకర్. అరుగో ఆమె మా అత్తగారు. మామగారు పూజామందిరంలో వున్నారు."

మల్లెపూవులాటి అతని బట్టలకి మల్లే అతని ముఖం కూడా తెల్లగా పాలిపోయింది.

"కొంచెం పనుంది బజార్లో-వస్తా...." అంటూ లేచాడు.

"సరూ ఆయనకి కాస్త కాఫీ అయినా యిచ్చావా, కూర్చోండి అప్పుడే వెళ్తానంటారేమిటి" అంటున్నారు మావారు.

"ఏదో మాట్లాడాలన్నారు కదా...."

నామాట వినిపించుకోకుండా గబగబ బయటి కెళ్ళిపోయాడతను.

"మగాళ్ళంతా ఇంతే" అన్నా శ్రీవారిని ఉడికిస్తూ.

"మా జన్మహక్కు" అన్నారు శ్రీవారు హుషారుగా విజిల్‌వేసి కన్నుకొడుతూ! ★